ప్రథమ ముద్రణము
1000 ప్రతులు

ధాతృ సం.
1937

గుంటూరు
చంద్రికా ముద్రాశాలయందు
ముద్రితము

మూల్యము
రు 0-

కృతజ్ఞత



శా. శ్రీవాణీగిరిజామనోహరులు సం
ప్రీతిన్ విలోకించుచున్
శ్రీవాచాభయభూరిశోభనములన్
క్షేమాయురారోగ్యస
ద్భావోదంచితభోగకీర్తులను వి
స్తారంబుగాఁ గూర్చుచున్
మావిఖ్యాతకుమారరాణ్మణిని బ్రే
మం బ్రోతు రెక్కాలమున్. 1

చ. తిరుపతి వేంకటేశకవి
ధీరులశిష్యుఁడ సుబ్బరాయఁడన్
గర మనురక్తి లోఁ బొదలఁ
గా మిముఁ గొల్చుచు మీదురాజ్యమం
దరయఁగ నిల్చుచున్ గురుఁడ
నైతిని గాపున గౌరవోన్నతుల్
బరపుచు నన్ను మీదయకుఁ
బాత్రునిఁ జేసితి రేమికావలెన్ ? 2

శా. నాకావ్యాస్మృతి కల్పనాగతి జగ
న్నాథేంద్రా! తెల్లంబుగా
నీకారుణ్యము నూతఁగాఁగొను చేతన్
నిర్మింపఁగా నయ్యె 'సీ
తాకల్యాణము'; - దాన సొంపెసఁగఁగా
ధల్ సూచి యోగాంశముల్
వీఁకంబూని నుతించి వ్రాసి రెలమిన్
విద్వాంసులున్ మిత్రులున్. 3

చ. అనుచు నృపాలశేఖరున
కయ్యది విన్నఁగ గౌరవాదరం
బున నది ప్రోత్సహించుటను
బొందుగ నిట్టుల నవ్యకావ్యమా
యనునటు లేర్చికూర్చితిమి
యందలిభాగము 'యోగరత్నము'
బను; నిది యొప్పు నున్నతని
శాలయ బాలుర పాఠ్య మౌటకున్. 4

గీ. క్రమముగా విశ్వవిద్యాధికారు లెల్లఁ
బాఠ్యపుస్తకములుగ మాప్రబంధములను
నిర్ణయించి ప్రోత్సాహమ్ము నించుకతన
నెలమి వారి కెప్పుడుఁ గృతజ్ఞులము మేము. 5

ఇట్లు,
సోదరకవులు.



తొలిపలుకు



స్నేహలతాకవితాసంఘలతిక బాపు సుబ్బరాయ వేంకటనారాయణ సోదరకవుల దోహదమున సమోఘముగాఁ బుష్పించి బటపోర్మిలుసంస్థానమునేకాక తెలుఁగునాట సంతయు సౌరభముల వెల్లిసి ముంచినది. ధారాళకవితామృత రసధార యుక్తివిద్వత్తయు భావసమ్మేళ మూలాధారము నుండి వెలువడి నానాముఖములఁ బ్రవహించుచున్నది.

ఇక్కవులకవితాకల్పవల్లి కమృతఫలము నిరంతరా స్వాదమధురము " సీతాకల్యాణము. " ఆంధ్రమును మఱింత మధుప్రియముగాఁ జేసి " దేశభాషలందుఁ దెలుఁగు లెస్స " యను నాంధ్రభోజుని నానుడిని వద్దయుఁ బలుతల తలంపునకుఁ దెచ్చుచున్నది.

ఈ ' యోగసంరక్షణ ' మట్టి యమృతఫలము తునుక. " నోరూరఁగఁ జవులఁబుట్టఁ జేయుచు " నూత్నరసము ధరిత్రి జాని కిచ్చినతావుప్రస్తావించెతె నతఁడున్యాయముతైన రసప్రసారములు నాస్వాదమునము గూర్చుచున్నవి.

ఇందలివిషయము సుపరిచితమైనట్టిదైనను గ్రంథా సంవిధానముంబట్టియు రచనాచాతుర్యముంబట్టియు నుత్కృష్టమైనది. యోగసంరక్షణఘట్టమును, నందు ప్రశంసభవివా

మిత్రి సంభాషణమును నాదికావ్య మగు శ్రీమద్రామాయణము నందును భాస్కర ప్రభృతులచే రచింపఁబడిన తెలుఁగురామాయణములందును అరవ ప్రసిద్ధప్రబంధ కర్త వరకవి కంబర్ మహాశయుని గ్రంథమునందును గూడఁ జాల స్వల్పముగానే వర్ణింపఁబడినది. ఈ సోదరకవు లట్లు గాక యీ సంభాషణమును నతివిపులముగఁ బెంచి దాని ప్రాముఖ్యమును జాటియున్నారు.

ఇందలి యితివృత్తము రామాయణకథావిస్తారమునకు మూలబీజం బనఁదగినట్టిది. విశ్వామిత్రుఁడు స్వయముగను రక్షించుకొనుటకుఁ దాను వలంతియే యయ్యును గ్రతుదీక్షఁ దా నుంట యాతుధానుల నాగ్రహింపఁగ రాదు గనుక రక్కసుల నుక్కడఁగింపను యాగమును సంరక్షింపను శక్తుఁడు రామచంద్రుఁడేయనియు ననేకగురువుల నుపాసించి యోగబలంబునఁ బరాత్పరతత్త్వంపుకలరూపు నెఱింగిన తాను రాముఁడు మహాత్ముఁడనియుఁ గడిందిపరాక్రమము గలవాఁడనియు నెఱిఁగినవాఁడనియుఁ దానిగాక ప్రభావసంపన్నుఁడును దశరథునికి నాప్తతముఁడును గులాచార్యుఁడును విశేషించి తనకు విరోధియు నగువసిష్ఠుఁడును ననవరత తపోనిరతు లగువామదేవాదిమహర్షు లందఱును నెఱుఁగుదు రనియు రాగద్వేషాదిపూరిత సంసారనిమగ్నుఁడును రాజసుఁడును ధర్మార్థకామములుమాత్రము గైకొన్న కేవల క్షత్రియుఁ డగునాతఁ డెఱుఁగఁజాలఁడనియుఁ జెప్పి దశరథునిఁ బుత్రవ్యామోహమునుండి విడిపింపఁజాలని వో తేక

లేకఁ గలిగినవాఁడును, అకృతాస్త్రుఁడును, బాలుఁడును, ఊనషోడశ వర్షప్రాయుఁడును, జ్యేష్ఠపుత్రుఁడనెడి భ్రాంతి నొంది యవ తారోద్దేశమునకుఁ బ్రతిభంగకరముగా రాముని దనచెంతనే యుంచుకొని యుండును.

అంతటఁ దాటకావధయు మారీచునిఁ జిమ్ముటయు సుబాహునిఁ జంపుటయు సహల్యాశాపవిమోచనము శివధనుర్భంగము సీతాకల్యాణము పరశురామగర్వభంగము — ఇత్యాది రామాయణోత్తరకథ జరిగియుండదు.

ఇంకను దీనివిశేష మేమనఁగా సుబాహుతాటకల కథలచే రక్కసులందుఁ దలజడి కలిగి వారు తమ యధీశ్వరుం డగు రావణునిచెంత రామునిగూర్చి మొఱలిడఁగా నాతఁడును రామునిపైఁ బగదీర్చుకొనుటకు సమయము నిరీక్షించుటయు సీతాపహరణాదికార్యములకును హేతువై తుదకు శ్రీమహావిష్ణువుయొక్క యవతారోద్దేశమును సఫలీకరింపఁ జేసినది.

అంతటి ప్రాముఖ్యముగల యీ రామాయణఘట్టమును లలితమృదులనికచకుసుమసురభిమంజులముగాఁ బ్రబంధధోరణిని విశదంపుమిసిమి చెన్నలరఁగ నీకవిసోదర కలకంఠద్వితయము దివ్యకంఠమున గానమొనర్చినది. అందులకు మనయందఱయభినందనములు నొప్పు. ఇంకను నీకవి

రాజహంసములజంట యుత్కృష్టకావ్యరచనలచే నభివృద్ధిం గాంచుచు లక్ష్మీసరస్వతుల కభిమానపాత్రము లగుచు వెలయుచుండునట్లు పరమేశ్వరుఁ డనుగ్రహించుఁ గాక !

చెన్నపట్టణము,

17–10–36.

ఇట్లు, సకలసుజనవిధేయుఁడు,

విద్వాన్ కే. వి. రాధాకృష్ణశాస్త్రి,

బి. ఏ., యల్. టి.,

ఆంధ్రభాషోపన్యాసకుఁడు,

లయోలాకాలేజి [illegible].



విమర్శనము



శ్రీయుత రామసుబ్బారాయ వేంకటనారాయణసోదర కవి విరచితమగు 'సీతాకళ్యాణ' మను గ్రంథమును, దదుద్ధృతమగు నీ 'యాగసంరక్షణము'ను సావధానముగఁ దిలకించితిని. ఈపొత్తమున వర్ణ్యము శుభోదయాభిలాషి రామకథావిధానము. పాకము ద్రాక్షాపాకము. ఆశయము నయధర్మప్రకటనము. ప్రయత్నము ప్రపూతాంధ్రభాషాయోషా పరిసాధనము.

గ్రంథావలోకావసరమున విమర్శనశీల మగునాహ్లాదయము నేతద్గ్రంథ మామూలాగ్ర మాకర్షించినను ముఖ్యముగ దశరథ విశ్వామిత్ర సంవాద సంవిధానము మఱింతయాకర్షించినదని నాసంతసమునఁ దారతమ్య మెఱిఁగింప సాహసించుచున్నాను.

ఈసంవాదము రాగవైరాగ్యములకు రెండింటికి బోధనోపకరణ మగుచుఁ బరమాత్మునితత్త్వమును స్మృతికిఁ దెచ్చుచున్నయది. తొలువొల్త రాగౌన్నత్య ముత్తమోత్తమముగఁ జిత్రింపఁబడినది. దశరథుఁ డఱువదివేలసంవత్సరములు "పుత్త్రసంతానభాగ్యంబు పొందలేక" జపతపోవ్రతాచరణంబున శ్రీరాముని గాంచెను. శ్రీరామవియోగ భారమున దశరథుఁడు "రాముని బాయునాకు నిఁక రాజ్యము దేటికి సౌఖ్య మేటికిన్" అని చింతించెడిని. రాజునకు రాజ్యము తనమేను. దశరథునకు రాజ్యమునకన్న రాముఁడు ప్రీతికరుఁడు. ఈపర్యాలోచనమున దశరథునకుఁ దనమేని

కన్న రాముఁడే ప్రీతికరుఁడు. రెండవది వైరాగ్యము. విరాగభావమే వైరాగ్యము. ఈరాగశూన్యతయే విరాగము. రాగప్రవృత్తియుఁ దదభావమును వైరాగ్యమునందు ద్యోతమానములు. కావుననే తొలుదొల్త రాగమన నేమియో తెలిసికొని యనుభవక్రమమునఁ దద్విజయమొనరించిన వాఁడు క్రమమైనవిరాగి యగు. అట్టివైరాగ్యమునకు సుఖకరమైనఫలము కలుగు. ఈసందర్భమున సోదరకవులు చిత్రించినప్రకార మసామాన్యవేద్యము. సోదరులకవితాశిల్పనైపుణ్య మిచ్చట నత్యంతశ్లాఘనీయముగ నున్నది.

"ఎక్కడ ఘోరదైత్యబల మెక్కడ రాముఁడు వారితో రణం! బెక్కడ?..." అని దశరథుఁడు ప్రసంగించు నప్పుడు రామునిరాకయందు నిరాశచేసికొనినవాఁడని చదువరులకుఁ దోఁపకమానదు. ఈప్రసంగమున రాగము గల్గియు దానిని జయింపవలసినయావశ్యకత దశరథపాత్రమునకుఁ గల్గించి యత్యంతానురక్తపదార్థత్యాగము కర్తవ్యముగా నుద్బోధించుకవులు విజ్ఞానిలోకమునకు వందనీయులు. ఈ యది రాగవైరాగ్యసమ్మేళన ప్రకటన భాగము.

ఈగ్రంథమునఁ బాత్రపోషణౌచితియు సముచితముగఁ గానవచ్చెడిని. సోదరకవులు విశ్వామిత్రునిసహజశీల మగు సత్యపరీక్షను విడువ లేదు. "సత్యము దప్పని సూర్యవంశమం" దుద్భవించిన దశరథమహారాజునందు సత్యాతిక్రమణ సంతర్జనవాక్యములు ప్రయోగింపఁబడినవి. ఈకొలఁది ప్రయత్నమున నిట్టిపాత్రపోషణౌచితినిఁ గాపాడుట కవిసోదరులధర్మౌదార్యమును జాటుచున్నది. మఱియు నీభాగ

మున సత్యవాక్పరిపాలనావశ్యకత సూచింపఁబడినది. "ప్రాణము పోయినన్ నియమపద్ధతిఁ బాయుదురే ధరావరుల్" అని వ్రాయుటలో సత్యము ప్రాణముకంటె నవశ్యరక్షణీయమను కవిజనాశయము విస్పష్టము. విశ్వామిత్రుని యాగమనమున దశరథుఁడు స్వయముగ నెదురేగి యాతిథ్యమొసంగుటనుబట్టి యతిథిసత్కారము రాజుల కవశ్యకర్తవ్యమని గ్రంథ ముద్బోధించుచున్నయది. ఇందు విచిత్రమగు భగవత్కారుణ్యము మూర్తీకరింపఁబడినది. పరమేశ్వరునకుఁ గన్నతండ్రి యగుటకంటె మానవున కేమి యాధిక్యము గావలయును? ఈవిధానమునుబట్టి చూడఁ బరమాత్ముఁడు భక్తులఋణమునఁ బోవఁడనియు నతనిఁ గొల్చువారలకు భంగము లేదనియు విశదము. 'వారిఁ జంపశక్తుండు శ్రీరామచంద్రుఁ డొకఁడె' యనువాక్యము చదువరులకు శ్రీరామునియందు భగవద్బుద్ధినిఁ గల్పించుచున్నది. సత్యధర్మసముద్బోధము గొంతవడి సేసి యొకేరీతి నవలంబించుట యకర్తవ్యమని యుపాయాంతర మూహించి యనృతదూషణము నారంభించి "అనృతం బాడెడివారికంటెఁ గలరా యత్యంతపాపాత్ములో జననాథా!" మొదలగు వాక్యములతో సత్యబోధనోద్దేశమే నెఱవేర్చుకొనిరి.

ఈగ్రంథమున "ననుమానము మానుము మానసమ్మనన్" మున్నగు శబ్దాలంకారప్రధానపాదములును "ప్రాణము వోయినన్ నియమపద్ధతిఁ బాయుదురే ధరావరుల్" "నిందావహమైనజీవితము నందుటకన్నను నైచ్య ముండునే?" మున్నగు నర్థాలంకారప్రధానపాదములును, "ఘన

మగు రూపు సూపెదవో కాదని దానిని రూపుమాపెదో" మున్నగుశయ్యాసారళ్యప్రధానపాదములును బెక్కు గలవు.

ఇట్టి పవిత్రకథాప్రచురణ మవలంబించి యవసరాభినవాంశమును బ్రచురించుచు భాషాసేవ చేయుసోదరకవులకు శ్రీరామచంద్రుఁ డాయురారోగ్యైశ్వర్యము లొసంగ నర్థింతును. ఇట్టి సత్కవిసోదరులఁ బోషించుద్వారమున భాషాసేవ చేయు శ్రీమత్కుమారరాజా సురభి వేంకట జగన్నాథరావుబహద్దరువారికి శ్రీవారికుటుంబమునకు శ్రీరాముఁడు దీర్ఘాయురారోగ్యైశ్వర్యము లొసంగి సౌభాగ్యప్రాప్తి కలుగఁజేయుఁగాత!

శ్రీవారి వాఙ్మయప్రపంచపోషణమున కిదియే ప్రథమసోపానము. శ్రీకుమారరాజావారి విద్వద్విద్యాపోషణాసక్తి 'సీతాకల్యాణ'మను కళ్యాణరూపగ్రంథస్వీకారముతో నారంభించిన దగుటచే శ్రీవారిభావిపరిపాలనము విద్యాప్రోత్సాహముతోడను విద్వదాదరముతోడను నిండియుండు ననుటకు శుభసూచకములు.

అపూర్వవిషయద్యోతకములును నీతిదాయకములును నగునిట్టి గ్రంథభాగములు విద్యార్థులకుఁ బఠనీయగ్రంథములుగా నియమింపఁబడినచో నత్యంతోపయోగకరము లగుటకు సందియము లేదు.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి,
సహస్రావధాని.

శ్రీమత్పరదేవతాయై నమః

యాగసంరక్షణము



కర మాద్య మక్షర మ
శేషకళామహిమాకరంబులో
నైకశుభప్రదంబు సక
లేష్టఫలావహ మార్తసజ్జనా
నీకశరణ్య మై వెలయు
నీపదపంకజయుగ్మ మర్థిమైఁ
జేకొనువారి కెల్లపుడుఁ
జేకురుఁగాదె శుభంబు శాంకరీ!

*　　　*　　　*

సీ. అశ్వమేధమహామఖానంతరం బొక్క
వర్ష మ్మటులు కడు హర్ష మెసఁగఁ
జనినంతఁ గౌసల్య చైత్రమాసంబున
సితపక్షమున నెంతో చెలువుమీఱ
నవమిఁ బునర్వసూనక్షత్రమందుఁ గ
ర్కటలగ్నమున రాముఁ గనియె, దశమిఁ
గైకేయి భరతునిఁ గనియెను మీనల
గ్నమునఁ బుష్యమిఁ గౌతుకమ్ము గదుర,

గీ. నంత నాశ్రేషఁ గర్కటమందు నాఁడు
కనియె లక్ష్మణశత్రుఘ్నులను సుమిత్ర
సకలసురమానసవులు చాల సంతసింప
మించి దశరథుహర్షంబు మిన్నుముట్టె. 2

ఉ. ఆసమయంబునం గురిసె హర్షముమీఱ లతాంతవృష్టి సం
తోసమెసంగఁగా సురలు దుందుభుల న్మ్రోయించి రచ్చరల్
భాసురరీతి నాడిరి చెలంగుచుఁ బాడిరి దేవగాయకుల్
భూసురకోటి కింపొదవ భూపతి చేసె ననేకదానముల్. 3

సీ. పురుడు సన్నంత భూవరుఁడు వసిష్ఠాది
మునులను బిలిపించి ముదముమీఱ
జాతకర్మంబును సలిపి కౌసల్యాత్మ
జునకు రాముం డనియును సుమిత్ర
కన్నసూనులకు లక్ష్మణుం డని శత్రుఘ్నుఁ
డనియును గైకేయియాత్మజునకు
భరతుం డనియు నామకరణంబు నొసరించె
నలవసిష్ఠమునీంద్రునాజ్ఞఁ జేసి

గీ. యన్నదానంబు నొసరించె నఖిలజనుల
కవనిసురులకు ధేనువుల్ హరులు కరులు
నగ్రహారంబులును రత్నహారములును
శతసహస్రంబు లొసఁగెను సంతసమున. 4

సీ. తాతకుఁ దాతయై దామోదరుం డొక్క
మానవేశ్వరునికుమారుఁ డయ్యె
మారునితండ్రియై మామనోహరుఁ డొక్క
మానినీమణికిఁ గుమారుఁ డయ్యె
వైకుంఠపురమున వసియించునాశ్రీని
వాసుఁ డయోధ్యానివాసి యయ్యెఁ
గలశాంబునిధివీచికలఁ దూఁగుహరి యొక్క
తూఁగుటుయ్యెలలోన నూఁగుచుండె

గీ. సనుచు సురలెల్ల సస్మితు లగుచు నుండ
నాజిసుతుఁ డయి కౌసల్య కవతరించి
లీల సాకేతపురి భర్మడోలయందు
రాముఁడై యూఁగుచుండె నారాయణుండు. 5

ఉ. మీనముగా జనించె నటుమీఁద నొకానొక కూర్మమయ్యె నా
పైన వరాహమయ్యె నటుపై నరకేసరి యయ్యె వామనుం
డై నడయాడె రేణుకకు నాత్మజుఁ డయ్యెను నేఁటి కాజికిన్
సూనుఁడుగా జనించె మధుసూదనులీలల నెన్న శక్యమే? 6

గీ. కుడుచునప్పుడు నటునిటు నడచునప్పు
డాడునప్పుడు నిద్రించునపుడు గూడ
భరతశత్రుఘ్ను లొక్కచో వరలుచుండ
రామలక్ష్మణు లొక్కచోఁ గ్రాలుచుండ్రు. 7

గీ. భువనమోహనలీలలఁ బుత్త్రు లహర
హంబు నభివృద్ధిఁ గనుచుండ నవనిజాని
వారి నుపనీతుల నొనర్చెఁ బ్రమద మెసఁగ
నష్టమకాలంబున వసిష్ఠునాజ్ఞఁ బూని. ౮

గీ. సానవట్టినవజ్రాలచంద మొప్ప
నధికతేజస్సమన్వితు లగుచు వారు
వెలుఁగఁజొచ్చిరి వడుగులై వేదశాస్త్ర
ములఁ బఠించుచుండిరి గురుకులమునందు. 9

గీ. అఖిలరాజకుమారుల కభ్యసింపఁ
దగుధనుర్వేదమందును దండనీతి
నద్భుతం బగుప్రావీణ్య మబ్బె నాజి
సుతుల కతిబాల్యమందె యాశ్చర్య మేను ! 10

సీ. పురుషోత్తముం డయ్యు నరవరాత్మజునీతి
మించునేర్పున నటియించువాఁడు
సర్వజ్ఞుఁ డయ్యును సకలధర్మంబుల
దేశికముఖమునఁ దెలియువాఁడు
సకలేశ్వరుం డయ్యు సామాన్యభంగి నీ
శ్వరపూజ లనిశంబు సలుపువాఁడు
విశ్వజగజ్జాలపిత యయ్యుఁ దల్లిదం
డ్రుల నిరతంబుఁ దాఁ గొలుచువాఁడు

గీ. అఖిలమునిమోక్షదాయకుఁ డయ్యు మునుల
వినయగౌరవ మెసఁగ సేవించువాఁడు
నగుచు ధర్మంబు నణుమాత్రమైన విడక
రాముఁ డత్యంతలోకాభిరాముఁ డయ్యె. 11

ఉ. ఆతనితమ్ములైన భరతాదు లలౌకికసత్యవిక్రమో
పేతులు సర్వసన్నుతవివేకసమంచితసద్గుణాయుతా
న్వీతులు రూపవైభవవినిర్జితకంతువసంతతారకా
నేతలు శత్రుజేతలు వినీతివరీతులు ఖ్యాతు లెంతయున్. 12

ఉ. ఈలలి సద్గుణాకరు లహీనపరాక్రములై కుమారకుల్
నాలుగుసాగరంబులన నాలుగువేదములట్టు లెంతయున్
గ్రాలుచునుండ వారలకుఁ గ్రందుగఁ బెండ్లియొనర్పఁ గోరిభూ
పాలకుఁ డొక్కనాఁడు తగుపంకజనేత్రల నిర్ణయింపఁగన్.

గీ. మంత్రులు పురోహితులును సామంతనృపులు
కులగురుండు వసిష్ఠుఁడు గూడి యున్న
నిండుసభలో సుధర్మ నాఖండలుండు
వోలె సింగంపుగద్దియ లీల నుండి. 14

గీ. హర్షబాష్పంబు లక్షుల నలముకొనఁగ
గురుముఖంబును మంత్రిశేఖరుమొగంబుఁ
జూచి యుల్లస దమృతంపుసోన లొలుక
వచనరచన లొనర్చుచుఁ బలికె నిట్లు. 15

ఉ. వేగమె రామముఖ్యులకుఁ బెండ్లియొనర్పఁగ వాంఛ నామదిన్
బాగుగ నాఁటికొన్నయది సాయక కారణమేమొకాని యో
నాగరికంపు బాగరుల నాతనయుల్ వరియింప మెచ్చువా
రో గుణవార్ధులార! కృప యోజనసేసి వచింపఁగోరెదన్.

గీ. అనుచునున్నంతఁ బ్రతిహారి యరుగుదెంచి
దేవ! దేవరఁ జూడ గాధేయమౌని
వర్యు లరుదెంచియున్నారు ద్వారమందు
ననుచు నల్లన విన్నప మాచరించె. 17

క. అది విని భూవరుఁ డంతట
ముదమున గాధేయమౌనిముఖ్యునిఁ గొనిరా
ముదలయిడి తాను వడివడి
నెదురేగి నమస్కరించి యెంతయు భక్తిన్. 18

గీ. తోడుకొనివచ్చి మిగుల సంతోష మొదవ
నర్ఘ్యపాద్యంబు లిచ్చి యుచ్చాసనమునఁ
గూరుచుండఁగఁ జేయుచుఁ గుశల మడిగి
యమృత మొలికెడిపలుకుల ననియె నిట్లు. 19

గీ. పావనం బయ్యె మాసభాభవన మిప్పు
డపరసూర్యునివలె వెల్గునట్టిమీరు
కరుణ వేంచేసియుండుటఁ గౌతుకమున
నంతరంగంబు పొంగె మహానుభావ! 20

చ. కుశికకులాబ్ధిచంద్ర! మునికుంజర! గాధికుమార! చెప్పుమా
కుశలమె నీకు శిష్యజనకోటికి క్షేమమె యాశ్రమంబులోఁ
గుశలమె తక్కువారలకుఁ గోరిక లన్నియు సాగుచున్నవే
నిశిచరబాధ లేక తపింతువె యాగసమాధియోగముల్!

చ. సతతము నీదు శిష్యులు సశాస్త్రములన్ స్మరియించుచుందురే
యతిథులకున్ సపర్యలు మహాత్మ! లభించునె? లోపమేనియున్
వెతకిన లేక సౌఖ్యములు వృద్ధిగొనం గనుచుందువే! మహా
క్రతువు లనంతరాయములుగాఁ గొనసాఁగఁగఁ జేయు యథావిధిన్?

మ. అనఘంబై విమలంబునై నిఖిలమాన్యంబై పవిత్రంబునై
ఘనమై దుర్లభమై యెసంగు శుభసత్కంజాతపాదద్వయీ
స్పర్శనభాగ్యంబును గాంచువారలకు సంప్రాప్తించునో గాధినం
దన! నిక్కంబుగ నిందు నందు సుఖసందర్భంబు లెన్నేనియున్.

ఉ. ధన్యుఁడనైతి నేఁడుగద; తావకదర్శనభాగ్య మెట్లు సా
మాన్యులకబ్బుఁ బుణ్యఫలమాత్ర మెసంగుట నేమొ నాదుమా
లిన్యము పోవఁగంటి, సఫలీకృతజన్ముఁడనైతి నెంతయున్
మాన్యతఁ గాంచఁగంటి, ననుమానము లేదు తరించె గోత్రమున్

ఉ. పావనమయ్యె మద్గృహము పావనమయ్యె మదంగనాత్రయం
బీవిధిఁ జూచి సంగొరత యించుకయైనఁ గనంగరాదు నే
పావనుఁడైతి నాసుతులు పావనులైరి మఱేమి కావలెన్
బావనసచ్చరిత్ర! మునివల్లభ! పావనగాధిసంభవా! 25

సీ. సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేయ శక్తుండవై
యలత్రిశంకుని దివి కంపినావు
సిద్ధాత్ముఁ డైనవసిష్ఠునితోఁ బంత
గించి బ్రహ్మర్షివై మించినావు
బొంకించుమిషచేతఁ బూతహరిశ్చంద్రు
సత్యంబు లోకానఁ జాటినావు
ఘనతపోనిష్ఠచేఁ దనరారి సప్తర్షు
లందున మేటివై యలరినావు

గీ. అట్టినీశక్తి వర్ణింప సజునికైనఁ
దరము కాదన్న మాబోటినరుల కెట్లు
శక్యమా నట్టిమిముఁ జూడఁ జాలుభాగ్య
మిపుడు గాంచితి నిందు స్వగృహమునందె. 26

ఉ. ఎట్టితపంబుఁ జేసితినొ యెట్టిజపంబు లొనర్చినాఁడనో
యెట్టివ్రతోగ్రనిష్ఠ ఫలమేర్పడఁ గంటినొ తొల్లిజన్మమం
దెట్టివిశేషదానముల నిచ్చితినో కద మిమ్ము నంటివా
రిట్టుల నాగృహంబు నలరించెడిభాగ్యము నాకుఁ జేకుర న్.

గీ. హేల జనుషాంధునకుఁ గల్గుదృష్టియట్లు
బహుతరదరిద్రునకు నబ్బుభాగ్యమట్లు
సమధికతృషార్తునకుఁ జిక్కునమృతమట్లు
గాదె మీరాక మాకిప్డు గాధిపుత్త్ర! 28

ఉ. చిత్రము మీనిరూఢి! సరిచెప్పఁగ మీవలె నెవ్వఁడెందు స
త్క్షత్రియవంశమందుఁ దొలుతం బ్రభవించి, తపఃపవిత్రచా
రిత్రముతోడ బ్రహ్మఋషివృద్ధిఁ గనెం దదనంతరంబు? లో
కత్రయకీర్తనీయ మగుఁగాదె భవన్మహిమంబు సంయమీ!

మ. వసుధన్యాం బొసరింపవచ్చితిరొ యన్యంబెద్దియైనం బ్రయో
జన ముంటం జనుదెంచినారొ త్రిజగత్సంభావ్య! తెల్పంగదే
పని నిక్కంబుగఁ గల్గెనేని యిదె నా ప్రాణంబు లర్పించియై
నను మీకోరికఁ దీర్చువాఁడ ననుమానం బేల చిత్తమ్మునన్.

చ. అతులతపఃప్రభావమున నంబుజసంభవు మీఱి సృష్టికిన్
బ్రతి యొనరించి పేర్వడసి భాసిలుమీరలు నన్నుఁ బోలుభూ
పతి నొకకార్యముల్ సలుపఁ బంచిన వాఁడది సేయకున్నదు
ర్గతిఁబడి నష్టకీర్తియయి భ్రష్టుఁడుగాఁడొకో మానిచంద్రమా

చ. అన విని కౌశికుండు శిర మల్లననూఁచి దరస్మితంబుతో
ఘనుల వసిష్ఠముఖ్యమునికాంతులఁ గన్గొని యిట్లువల్కె నీ
జనవరుఁ డాత్రిశంకుసుతుసాటి నిజంబుగ సత్యసంధతన్
దినకరవంశపావనుఁడు దీర్పకయుండునె నాదుకోరికల్? 32

క. అని రాజుమొగముఁ గన్గొని
మునిరాజు వచించె నిట్లు ముమ్మాటికి నీ
వని బొంకనట్టివీరుఁడ
వని యేకద నిన్నుఁ జూడ నరుదెంచుటయున్. 33

క. పని యెట్టిదైనఁ దీర్చెద
ననియంటివి గానఁ జెప్పనగు నీకు నావ
చ్చినపనిఁ జెప్పెద వినుమా
దినకరవంశాబ్ధిసోమ! తేజోధామా! 34

గీ. ఏ నొకానొక ఫలసిద్ధి నెంచి యొక్క
యాగ మొనరించుచుండఁగ యాతుధాను
లతులమాయాబలాధికు లామఖంబుఁ
జెఱచుచున్నారు నా రెదు వెఱపు లేక. 35

గీ. యాగవేదికయందు మాయాబలంబు
మెఱయ మాంసము రక్తముఁ గురియుచున్న
వారు; క్రతుదీక్ష నే నుంట వారిమీఁద
నాగ్రహింపంగ రాదు నా కవనినాథ! 36

గీ. వారు రావణుబలగము వా రవార్య
బలులు మారీచుఁ డనియు సుబాహుఁ డనియు
నందు రారక్కసుల రణమందు వారిఁ
జంప శక్తుండు మీరాముచంద్రుఁ డొకఁడె. 37

క. కావున నాజన్నంబును
గావఁగ నారక్కసులను ఖండించుటకున్
జేవ గలనీకుమారుని
నావెంటను బంపుమయ్య నరనాథ! వెసన్. 38

చ. అనవిని గుండెఝల్లన ధరాధిపుఁ డించుక మూర్ఛవోయి యా
క్షణమునఁ దేఱి కౌశికు మొగంబును దైన్యముతోడఁ జూచుచు
న్మునివర ! యిట్టికోరికల మున్నెవరైనను గోరియుండిరే
జనవరు లెవ్వరేనియును సమ్మతి నిట్టివి తీర్చియుండిరే ? 39

ఉ. ఎక్కడ ఘోరదైత్యబల మెక్కడ రాముఁడు వారితోరణం
బెక్కడ? వారల న్గెలుచు టెక్కడ? యజ్ఞము పూర్తినొందఁగా
నెక్కడ రక్షణంబు? కలవే యిటువంటివిచిత్రధర్మముల్ ?
చక్కఁదలంప గాధినృపసంభవ! గాత్రము కంపమొందెడిన్.

చ. ననుఁ బరిహాసమాడుటకొ నామనమంబరయంగ నెంచియో
తనయుని వెంటఁబంపుమని తప్పయు వింతగఁ గోరియుంటి; రే
మనఁగలవాఁడ మీనుడివినట్టినిశాటుల ముట్ట నేనె యో
పనుగద, యర్భకుం డెటుల వారల ముట్టెడి నిర్భయంబుగన్.

గీ. వరుస నఱువదివేలసంవత్సరములు
పుత్త్రసంతానభాగ్యంబు పొందలేక
జపతపోవ్రతయాగముల నెన్నొ సలిపి తుదకు
నల్వురఁ గుమారులను గాంచినాఁడ నేను. 42

గీ. అల్ల రాముండు పుత్త్రులయందు జ్యేష్ఠుఁ
డగుచు ధర్మప్రధానుఁడై యలరు కతన
లక్ష్మణభరతశత్రుఘ్నులయెడ కంటె
నతనియం దనురాగ మత్యంత మలరు. 43

ఉ. రాముఁడు చిన్నవాఁడు రణరంగ మెఱుంగఁడు శస్త్రవిద్యలేఁ
దేమియు నేర్వఁబోవఁడు గ్రహింపఁగ లేఁడు బలాబలంబులన్
రామునిఁ బాయు నాకు నిఁక రాజ్యమదేటికి సౌఖ్యమేటికే
నేమెయిఁ జూచిన న్విడువ నిచ్చ జనింపదు రామభద్రునిన్.

చ. మునికులనాథ! నీమఖము పూర్తిగ నయ్యెడుదాఁక నేను నీ
యనుమతిఁ దప్పకుండఁ జతురంగబలంబులఁ గూడి వచ్చి యే
యనువుననైనఁ గాచెదను; నాత్మసుతున్ దయ నేలుమయ్య నా
మనవిని జిత్తగించి చనుమా వెనువెంటనె సత్తు నిప్పుడే ? 45

చ. అనుటయుఁ గౌశికుండపుడు హంసకులాగ్రణి! మేలు మేలు నీ
వనినటు లేము నిన్నుఁ బరిహాసములాడుచుఁ గూరుచున్న నీ
మనముఁ బరీక్షఁ జేసినను మా కొకలాభము గల్గనేర్చునే?
పని మఱిలేదె మాకు నిటుపల్కుట ధర్మమె మమ్ము [illegible].

క. ఇప్పుడె కద యే మడిగినఁ
దప్పక నే నిత్తునంటి దాతవు బళె నీ
గొప్పఁదన మింతమాత్రమె
తప్పించుకొనంగఁ జూచెదవె నేర్పుమెయిన్. 47

ఉ. కోరినకోర్కెలెల్ల సమకూర్తునటంచుఁ బ్రతిజ్ఞఁ బట్టి నన్
గోరుమటంచుఁ జెప్పితి వకుంఠితభక్తిని వెల్లడించి వి
స్తారపరాక్రమాఢ్యమయి సత్యము దప్పని సూర్యవంశమం
దారయ నుద్భవించితి వటంచుఁ దలంచితి నిన్ను భూవరా!

ఉ. కాని భవత్ప్రతిజ్ఞ క్షణకాలమె నిల్చునటం చెఱుంగుచో
దానముసేయు దాతవలె దబ్బరమాటలు వల్కు నిన్నిటుల్
నేను గరంబు సాచి ధరణీధవ! యాచనసేయ వత్తునే
ప్రాణముపోయినన్ నియమపద్ధతిఁ బాయుదురే ధరావరుల్?

ఉ. నీవలనన్ జనించె నపనింద కళంక మనంగ నెట్టిదో
భూవలయంబునం దెఱుఁగఁ బోని ప్రభాకరవంశమందు, ధా
త్రీవర! చాలుఁజాలు భవదీయచరిత్రము చిత్రమాయె నిం
దావహమైన జీవితము నందుట కన్నను నైచ్యముండునే?

చ. రవికులసార్వభౌమ! వినరాదుగదా భవదీయవంశజుల్
ప్రవిమలనీతిధర్మములఁ బాసిన రాజులటంచు మున్ను నా
రవికుల మంతకున్ దగనిరట్టు భవత్పరిపాలనంబునన్
దవిలె నటంచు నిన్నిది మొదల్ జనులెల్లరుఁ దిట్టకుందురే!

చ. మనుకులసంభవుండ వసమప్రథితప్రతిభాఢ్యుఁడవో వసి
ష్ఠునకు విధేయశిష్యుఁడవు చోద్యముగాదె వివేకశాలివై
మనుజవరేణ్య! నీ వనినమాటను దప్పుట? యింతకంటె హె
చ్చనఁ దగుపాపమున్నె? నిరయంబున నిన్నది గూల్పకుండునే!

సీ. అన్నదానాదిమహాకార్యఫల మొక్క
యనృతభాషణముతో నణఁగిపోవు
జపతపోనిష్ఠాదిసత్కృత్యఫల మొక్క
యనృతభాషణముతో నణఁగిపోవు

చిరకాలతీర్థసంసేవనఫల మొక్క-
యనృతభాషణముతో సణంగిపోవు
దానధర్మక్రియాతాత్పర్యఫల మొక్క-
యనృతభాషణముతో సణంగిపోవు

గీ. అశ్వమేధమహాక్రతు వైన నరయ
సత్యవాక్యంబుతో నెట్లు సాటియగును ?
గాన కీర్తి నార్జించుభూజాని వైన
నాడి తప్పంగ నేల ? యీనాడు నీవు ? 53

చ. అనృతము లాడువారి కనఘా! చిరకీర్తి యణంగిపోవదే!
దినకరవంశజుండవయి తెంపున నాడినమాటఁ దప్పవ
చ్చునె? మనువంశసంభవులు శుద్ధచరిత్రు లటన్న కీర్తికిౕ
ఘనమగురూపుసూ పెదవొ, కానినిచానిని[illegible]పువమా పెదో

మ. అనృతంబాడెడివారికం జెఁగలరా? యత్యంతపాపాత్ములో
జననాథా! యలసత్యసంధుని హరిశ్చంద్రుని బ్రతిష్ఠించు నీ
యినవంశమ్మున నింత కేర్పడఁ డోకం జేసినన్ మృషావాదిఁ జి
న్నె నయుంబో యిఁక నామహాపయశ మోయి సుంత
[రోజింపుమా. 55

ఉ. ఆయినవంశభూధవుని నాజిని నాదిని గాధిసూనుఁ డు
పాయముతోడఁ జూడఁ జనిసంతటఁ గోరినకోర్కు లిత్తునం

చాయతభక్తితోఁ బలికె; నంతట రాముని బంపఁగోరఁగా
నీయఁగలే దటంచు జను లెల్లరుఁ బ్రివ్వఁగ నిన్నుఁ దిట్టరే?

గీ. అలహరిశ్చంద్రుఁ డేవంశమందుఁ బుట్టె
నందె నీవును బుట్టితి వైన నేమి ?
ఆతనికి, నీకు సుగుణోదయంబునందు
హస్తిమశకాంతరంబు, వాదాడ నేల ? 57

గీ. హంసకులజులయందున నాఁటి యొకఁడు
యాడితప్పించుకొనఁగల్గినట్టిబుద్ధి
శాలి యనియెడికీర్తి యాచంద్రతార
కముగ నిల్చును బొమ్మ భూకాంతమౌళి ! 58

మ. అనుచున్ దిగ్గన లేచిపోవుటకునై యత్నింపఁగా నాజియ
మ్మునిపాదంబులవ్రాలియిట్లనియెనో పుణ్యాత్మ! మీయాగ్రహం
బున కే నెంతటివాఁడ నావలనఁ దప్పొగ్గైన మన్నింపుఁ డే
మసమా రాముఁడశక్తుఁ డింతయును మీయాగంబు రక్షింపఁగన్

గీ. తెలివిమాలినవాఁడ నాబలముకొలఁది
నెఱుఁగఁజాల కే మడిగిన నిత్తు నంటి
నన్నమాత్రంబునకె రాము నడుగఁదగునె ?
యడుగ నీకున్న నాగ్రహమందఁ దగునె ? 60

చ. తనయులఁగోరి యేఁబడినతాపము దైవమెఱుంగు నెట్లొయా
వనట యడంగె నేఁటి కొకభంగి సుఖంబుగనుంటి మీరు నా

తనయునిఘోరరాక్షసులఁదాఁకఁగఁబంపుటన్నఁజంపుకో
మ్మనుటయకాదె యట్టులననౌనె?మహాత్మ!దయాపయోనిధీ!

గీ. బాలుఁ డకృతాస్త్రుఁ డెన్నఁడుఁ బ్రధనమన్న
మాట వినియైన నుండఁ డేమాడ్కిఁ బోర
నేర్చు నెట్టులైన నన్ను మన్నింపవలయుఁ
దనయుగతి నన్నుఁ జూడుఁడీ మునికులేశ ! 62

గీ. అనుచుఁ బదములఁ బడి చాల వసరువాని
వేడికన్నీరు గార్చుచు వేఁడువాని
నాథరాజానిఁ గని మౌని యాగ్రహంబు
మాని దయఁబూని పలికె నిమ్మాడ్కి నపుడు. 63

గీ. నీకుమారునితత్త్వంబు నీ వెఱుంగ
వతఁడు సామాన్యబాలకుం డనుచుఁ దలఁచు
చున్నవాఁడవు తండ్రివై యున్నకతన
నెట్లు బోధింపవలయునో యెఱుఁగఁజాల. 64

గీ. రామభద్రునిసత్యపరాక్రమంబు
తన్మహత్త్వంబు నాకును దాపసోత్త
ములకు నీగురుఁడు వసిష్ఠమునివరునకుఁ
గాక యేరికిఁ దెలియ శక్యంబు గాదు. 65

ఉ. సూనుఁడుచిన్నవాఁడనుచుభూపులఁదాఁకెనుశక్తిగాంచఁగా
లేనికుమారుఁడంచు రణలేశ మెఱుఁగనివాఁ డటంచు నీ

మానసమందుసందియముమానుము రాముఁడు దేవతుల్యుఁడో
మానవనాథ! నమ్ము మనుమానముమానుము మానసమ్మునన్.

ఉ. కావున నీదురాజ్యము విఖ్యాతయశోవిభవాభిరామమై
దేవత లెల్లరుం బొగడు తేజము గాంచఁగఁ గాంతుయున్నచో
నా వెనువెంట నిర్భయమనమ్మున ధైర్యనిధానమూర్తివై
నీవరపుత్త్రునిన్ విమలనీతిగుణాఢ్యుని రాముఁ బంపుమా.

క. నాపని నెఱవేర్పఁగఁ బరు
లోపరు నీకొడుకు రాముఁ డొక్కఁడె యోపున్
దాపముఁ జెందక పంపుము
నాపలుకులు విశ్వసించినన్ శుభము లగున్. 68

క. మీరాముబలము విక్రమ
మీరాముఁడు పల్కుపల్కు లెట్టివొ యెఱుఁగన్
నేరరు పరులు వసిష్ఠుం
డారయఁగలఁ డడిగిచూడు మాఘునునైనన్. 69

క. అన విని వసిష్ఠముని రా
మునితత్త్వ మెఱుంగుయోగిపుంగవుఁ డాటన్
జనవరునితోడ నిట్లని
యెను మందస్మితము సేసి యెల్లరు వినఁగన్. 70

గీ. కౌశికునిమాట వేదవాక్యంబు రామ
భద్రుఁ డసహాయశూరుండు బాలుఁడయ్యు

రక్కసులనెల్లఁ ద్రుటిలోన నుక్కడంచుఁ
బంపనగుఁ గౌశికునితోడ భద్ర మగును. 71

చ. అనవిని రాముఁబంపుటకు నాజి ముదంబునసమ్మతించె దో
డనె సనుదెంచి మౌనినికటంబున నిల్చెను రామచంద్రుఁడా
తని విడలేక నీడవలెఁ దమ్ముఁడు లక్ష్మణుఁడు ప్రయాణమై
మునివరువెంట నేగుటకు మోదమునం జనుదెంచె నంతటన్.

ఆ. మునికరంబులందు ముదమునఁ గొడుకుల
కరము లుంచి దైవఘటన మెంచి
కలుగుఁగాక మీకుఁ గల్యాణములు పోయి
రండటంచుఁ బంపె రాజు సుతుల. 73

చ. స్మరహరు వెంబడించి చనుస్కందగజాస్యులపోల్కి బ్రహ్మతో
నరిగెడు నశ్వినీతనయులట్లు మునీశ్వరు వెంట జంట నా
నరవరపుత్త్రు లేగునెడ నాట్యమొనర్చిరి నిర్జరాంగనల్
మొరసెను దేవదుందుభులు పుష్పసువృష్టి యొసంగ నంతటన్.

గీ. మౌనమును బూని వడివడి మౌని సార్ధ
యోజనం బేగి యంతట నొక్కచోట
నాగి రామునితో నిట్టు లనియె రామ
చంద్ర! పూతుఁడవై చేత జలముఁ గొనుము. 75

క. కొను మివె బలాతిబల లను
ఘనవిద్యలు వీని నీవు గ్రహియించిన, డ

ప్పనిఁ గొన వాఁకలి నొందవు
జనియింపదు నీకు నెట్టిశ్రమ మెయ్యెడలన్. 76

చ. కలుగవు రోగముల్నిదురఁగాంచిన యప్పుడుగూడ [సోఁకుమూఁ
కలభయ ముండ దెల్లపుడు గల్గు శుభంబులు కీర్తి గల్గు ని
శ్చల మగుజ్ఞాన మబ్బు నరిసంఘవిదారణబాహుశక్తియుఁ
గలుగు ననంతసౌఖ్యములు గల్గుఁ దొలంగు నరిష్టజాలముల్.

గీ. అనుచు నావిద్యల నొసంగి హర్ష మెసఁగ
రామలక్ష్మణసహితుఁడై రాజమౌని
యందె యారేయి తృణశయ్యలందుఁ బుచ్చి
బయలుదేఱెను మరలఁ బ్రభాతమందు. 78

గీ. కొంతద వ్వేగి సాయ మానంత వార
లల్లనల్లన నొకసుందరాశ్రమంబుఁ
జేరి రంతట నాగి కౌశికుఁడు రామ
లక్ష్మణులఁ జూచి యిట్లు పల్కంగ సాగె. 79

మ. కనుఁడిచ్చోట నెగంగఁగూడుసరయూకల్లోలినీరత్న;మీ
మునివాటంబునదీద్వయంబునడుమన్బొల్పారు;నీయాశ్రమం
బుననే పూర్వము కృత్తివాసుఁడు తపంబుం జేసె;నిచ్చోటనే
తనువుం బాసియనంగుఁడయ్యెమునుగందర్పుండుదర్పంబఱన్

గీ. ఇంచు [illegible]
సంగ చేసి [illegible] ! [illegible]
[illegible]
[illegible] ౪౧

గీ. అరయ [illegible]
[illegible]
[illegible]
[illegible] ౪౨

వ. అనివచింయించు [illegible]
[illegible]
[illegible] నమొసరించి [illegible]
మునివరు [illegible]

క. పఱువాత లేచి [illegible]
సురకల్లోలవతి [illegible]
గిరి దక్షిణ [illegible] గల
తరువల్లీలతల [illegible] ౪౩

చ. చనిచని [illegible]
[illegible]
[illegible]
[illegible]

కం. ఘనసన్యాసాశ్రమంబును
ఘనమగు పుణ్యక్షేత్రమగు పూనిపురిగనుఁ గనరామే
ఘనవిభవ మొప్ప నిచ్చని
తా నిచ్చెను దానంబు పైవారంగన్. 86

గీ. భక్తి చూపి యీమునివేత వ్రతుని సధింప
నామనిక సంటు బ్రహ్మహత్యాఘ మందు
పాలనఁ గోగ్రాసములములు గలిగి మేన
బాధపడె నాతఁ డంతయు నానిసలన. 87

సీ. కలిగినయాగ్రాసముల బాధ వారింప
స్నిగ్ధ గానమియు మునిప్రవరులుఁ
గంగాతీరంబులను నొసఁగి గంగాజలముఁ బోసి
యిచట స్నానంబు సేయించి రిమ్ముఁ
దొలఁగెను గోగ్రాసముల పీడ యిచ్చోట
సద్వికారణంబుగ హాస్య మంది
సగ మొసంగెను బురందరుఁ డీప్రదేశము
లకుఁ బాడిపంట లొద్దికను గలుగ

గీ. నాఁటినుండియు పులదముల్ నాఁ గరూశ
ములు లవ వన్నెకు నెక్కి శోభిలుచునుండె
నీప్రదేశంబు లిద్ధర నెందు లేని
పాఁడికిని బంటకును నాటపట్టు లగుచు. 88

గీ. కాని తాటక యనెడురాకాసి యొకతె
కొన్నివత్సరములనుండి క్రూరవృత్తిఁ
దెరువు లరికట్టి మిగుల నీదేశములను
బాధవెట్టుచు నున్నది బహువిధముల. 89

ఉ. ఎక్కడ లేనిసంపదల కిక్కలు లెక్కకు మీఱుపల్లెలం
జక్కనిపట్టణంబులను జాలమనోజ్ఞములై సతంబు నా
జక్కలజేనితోఁటలకు సాటిగ నుండినయీస్థలంబు లా
రక్కసిపీడ కోర్వక యరణ్యము లయ్యెను నేఁటి కీగతిన్. 90

గీ. వేయిగజములబలమున వెలయుదాని
ఘోరరూపంబుఁ గనినంత గుండె లవియు
నెట్టిధీరులకైన; నాయింతిఁ జంప
వలయు నిప్పుడు మీరు మీబలము మెఱయ. 91

గీ. అతివఁ జంపుట పాపంబె యగును గాని
యిట్టిక్రూరనిశాటినిఁ బట్టి చంపు
టెంతొ పుణ్యప్రదం బగుకృత్య మరయ
సౌఖ్య మగు దీనిచే సర్వజనుల కవని. 92

క. ఈరక్కసికొడుకేసుఁడి
మారీచుం డనెడివాఁడు మన్మఖమున కా
క్రూరుండె యంతరాయము
సారెకు నొనరించుచుండు సాహసికుండై. 93

చ. అనవిని రామచంద్రుఁడు వనాంతరజంతుశకుంతసంతతుల్
ఘనముగ దద్దరిల్ల గిరికందరసీమలు మాఱుమ్రోయఁగా
వనధులు ఘూర్ణిలంగ దిగిభంబులు కంపమునొందఁగా ధను
ర్గుణనినదంబొనర్చె మునికుంజరుఁ డెంతయు మేలుమేలనన్.

గీ. ప్రళయకాలకరాళపర్జన్యగర్జ
కొజ్జయై కాంచనకశిపు నుక్కడంచు
నాఁటినరసింహహుంకృతి గీటడంచు
సమ్మహాదారుణధ్వని నాలకించి. 95

ఉ. కాటుకకొండఁబోలుఘనకాయము పాఱలబోలుదంతముల్
చేఁటలఁబోలుగోళ్ళు పెనుచీపురుకట్టను బోలుజుట్టు నా
రాటపుఁజూపు శైలకుహరంబును మీఱెడినోరు గల్గు నా
తాటక యేగుదెంచి బెడిదంబుగ హుంకృతులాచరించుచున్

చ. పటపటఁ బండ్లుగీటుచు నభంబగలంగడుబొబ్బరించుచున్
బటుతరకోపభారమునఁ బైఁబడ బారలు సాచుచున్ రజః
పటలము రేచుచున్ గహనపావకగోళకరాళనేత్రయై
గుటుకున రామలక్ష్మణుల ఘోరగతిం గబళింప డాసినన్.

చ. చిఱునగ వొప్ప దాశరథి చివ్వున శింజిని టంగుటంగనన్
మొరయఁగఁ జేయుచుం గసకపుంఖశిలీముఖసంచయంబులన్
ఖరకరదుర్నిరీక్ష్యకరకాండసదృశములన్ ఘనంబుగాఁ
గురిసిన సన్నిశాటియును గొండొకదూరము పాఱి మాయయై

గీ. ఘనశిలావృష్టి రామలక్ష్మణుల మీఁద
కాంత్యఁ గప్పిన రాముఁ డాగ్రహించి యపుడు
నవిరళామోఘశరవృష్టి సలుపఁ జేసి
దాని చేతులు ఖండించె దారుణముగ. 99

గీ. దానఁ గ్రోధంబు ద్విగుణీకృతంబుగాఁగ
రామచంద్రుని మ్రింగ నుగ్రముగ నరుగు
తాటకను గాంచి సౌమిత్రి తరుణసమయ
ముక్కుసెవులను ఖండించె సక్కజముగ. 100

ఆ. అంత నన్నిశాటి యారాజపుత్త్రుల
యెదుట నిలిచి పోర బెదరి యసుర
మాయఁ జేసి వారి మాయింప నెంచి య
దృశ్య యగుచుఁ బోరఁ దొడఁగె మిగుల. 101

గీ. కామరూపిణి గావున క్షణమున కొక
యాకృతినిఁ దాల్చి యెంతయు భీకరముగఁ
బాంసుపాషాణచయవృష్టిఁ బరపుచున్న
పొగరుఁ గని భూరికోపంబు పొంగి పొరలి. 102

గీ. ప్రళయపర్జన్యగర్జను బరిహసించు
సింహనాదంబుఁ గావించి శితశరముల
సూటిగా దానియురమున నాటి రాముఁ
డవనిఁ గూల్చెను దాటక నద్భుతముగ. 103

గీ. అఖిలమాయాకృతుల వీడి యాత్మరూప
మును ధరించి ధరాధర మనఁగ భూమిఁ
జచ్చి పడియున్నయారక్కసను ముదంబు
గదురఁ గని రాముఁ గొనియాడెఁ గౌశికుండు. 104

చ. అలఘుబలంబుఁ గ్రౌర్యమున హంకృతి నూనియ నేకవత్సరం
బులు నరకోటి ధేనుగణము న్మదమారఁగ మెక్కి మెక్కి య
మ్మలదకరూశదేశముల మాపినరక్కసి దేహ మవ్వనిన్
గలబహుజంతుకోటి కుతుకమ్మున మెక్కెను వెక్కసంబుగన్.

గీ. ఇంద్రముఖసర్వనిర్జరు లేగుదెంచి
రాము సధికాదరంబునఁ బ్రస్తుతించి
మునికులోత్తముఁ డౌకౌశికునకు మ్రొక్కి
యంజలిఘటించి ప్రార్థించి రంత నిట్లు. 106

క. సురసుజనహితముగా ని
ర్జరవైరులఁ జంప ధరణి జన్మించినయా
హరి గదె యీరాముఁడు ముని
వర! వేఱుగ మీకుఁ జెప్పవలయునె దానిన్? 107

గీ. ఐన మిము వేఁడుకొందు మోయనఘ! మీరు
ఘోరతపము నొనర్చి కైకొనినయస్త్ర
రాజములనెల్ల నొసఁగుఁడు రామచంద్రు
నకు శుభం బగు నెల్లవారికి ధరిత్రి. 108

గీ. ఇట్లు ప్రార్థించి నిర్జరు లేగ మౌని
రామలక్ష్మణసహితుఁడై రాత్రి యచట
నుండి మఱునాఁడు రామున కొసఁగెఁ బ్రీతి
నఖిలదివ్యాస్త్రముల నాతఁ డవి గ్రహించె. 109

చ. మునివరునాజ్ఞ నొగలను బూని ముదమ్మున వాని నల్లఁద
మ్మునకు నొసంగె నా వెనుక మువ్వురు నవ్వని వీడి యున్నిగో
చనుఁ డపరాద్రిఁ జేరుతఱిఁ జక్కఁగఁ జేరిరి సిద్ధాశ్రమం
బును శుకముఖ్యపక్షిగసమూహమనోహరగీత పూర్ణమై.

గీ. వారిఁ గాంచి తదాశ్రమవాసులైన
మౌను లెల్లరుఁ గౌశికమౌనిమఖము
జరుగు నిర్విఘ్నముగ నింక శాస్త్రవిహిత
పద్ధతి నటంచు సంతోషభరితు లగుచు. 111

గీ. రామచంద్రుండు తాటక రణమునందుఁ
జంపె ననువార్త వినియుంట సన్నుతింప
సాగి రాతనిబలమును శౌర్యగరిమ
సత్యవిక్రమమును గుణసంపదలను. 112

గీ. కౌశికుండును స్వాశ్రమకథయుఁ దాను
సలుపఁబూనినయధ్వరచరిత మంత
రామలక్ష్మణులకుఁ జెప్పి రాత్రి చనఁగఁ
దెల్లవారినయంతట నుల్లసమున. 113

గీ. ఎల్లవారికిఁ గర్తవ్య మెఱుఁగఁజేసి
రామలక్ష్మణులను యాగరక్షణమున
నపరిమత్తత నుండఁగా నాజ్ఞ యిచ్చి
మౌనమును దాల్చి దొరకొనె మఖ మొనర్ప. 114

క. శరచాపకరులు రిపుభీ
కరులు ధరావరునిసుతులు కడుశ్రద్ధ మునీ
శ్వరుఁ గావ నైదుదినములు
జరిగె మఖం బెల్లమునులు సంతోషపడన్. 115

గీ. కాని కడపటినాఁడు రక్కసులమూఁక
వచ్చి మఖవేది నెత్తురువాన గురిసి
సవన మపవిత్రముం జేయసాగునంత
రామభద్రుండు లయకాలభీముపగిది. 116

గీ. ఉగ్రుఁడై కిన్క మారీచునురము వగుల
మానవాస్త్రంబు నేసిన వాని నూఱు
యోజనంబులు గొంపోయి యుదధిలోనఁ
బాఱవైచెఁ దదస్త్రంబు భయదలీల. 117

సీ. పిదప రాముఁడు శత్రుభీకర మయినయా
గ్నేయాస్త్రమును బ్రయోగింప నదియు
వక్షఃకవాటంబు వ్రచ్చి సుబాహుని
యమనిలయంబున కనిపె నంత

దక్కినరక్కసుల్ తమదండనాయకుల్
ధరణిఁగూలుటఁ జూచి ధైర్య మేఁది
కలగుండువడుచుండఁ గాంచి రాముఁడు వా
యవ్యాస్త్రమున వారి హతులఁ జేసె
గీ. నంత నిర్విఘ్నముగ సాగ సధ్వరంబు
గాఢహర్షంబు నొందెను గాధిసుతుఁడు
రామలక్ష్మణులును గరిపరాక్రములు
బాగడి రాశ్రమవాసులౌ మునులు మిగుల. 118

ఉ. అమ్మఱునాఁడు భానుఁడుదయాచలమందు వెలుంగుచుండఁ గా
ర్యమ్ములనెల్లఁ దీర్చికొని యాజిసుతుల్ దరహాసనుందరా
స్యమ్ములతోడఁ గౌశికునిసన్నిధి నిల్చి మహానుభావ! కా
ర్యమ్మిఁక మే మొనర్పఁదగునట్టిది తెల్పుమటన్న నాతఁడున్.
గీ. పలికె నిట్టులు మీబాహుబలముపలన
ధరణి సిద్ధాశ్రమం బనఁ దనరుచున్న
యట్టియీయాశ్రమంబు సార్థాభిధాన
మయ్యె నేఁటికి ; సంతోషమయ్యె నాకు. 120

చ. జనకనృపాలమౌళియొకజన్నముసేయుచునున్నవాఁడు దా
నిని గనువేడ్క నెల్లరు మునిపరివరు లనుచున్నవారు నే
నును జన నిశ్చయించితి మనోహరమౌ ఘనపుణ్యకారణం
బునగునమ్మఖంబుఁ గనఁబోవుద మేము నె మాని శ్రీనుఁడ

* * *

గుంటూరు, చంద్రికా ముద్రాశాలయందు ముద్రితము.